ప్రచురణార్థమైన

**భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము**

**సివిల్ అప్పీలేట్ అధికారపరిధి**

**సివిల్ అప్పీలు నెంబరు–1815/2020**

(స్పెషల్ లీవు పిటిషన్(సి) నెంబరు.19292/2018 నుండి వెలువడిన)

తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ మరియు ఇంకొకరు
....... అప్పీలుదారులు

మరియు

మెస్సర్. శ్రీగ్ధా బెవారేజస్ ....... ప్రతివాది

**తీర్పు**

**సంజయ్ కిషన్ కౌల్, న్యాయమూర్తి.**

1. శ్రీయుతులు వేలం కొనుగోలు దారుడైన ఎస్.బి. బెవారేజస్ ప్రైవేట్ లిమిటెడ్, కు చెందిన బకాయిలు చెల్లించుటలో విఫలమైనందు వలన, ఫలితముగా,సిండికేట్ బ్యాంకు (హామీ పొందిన ఋణ దాతలు), సెక్యూరిటైజెషన్ మరియురికంస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియుఎన్ ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు , 2002కి (ఇక ముందు సార్ఫెసి చట్టముగా చెప్పబడు) లోబడిన , వేలములో ప్రతివాది ఒక వేలం కొనుగోలుదారుడు స్వీకరణకు వచ్చిన వివాదాస్పదమైన న్యాయ సంబంధిత అంశము ఏమనగా , గత యాజమానికి చెందిన , విద్యుత్ బకాయిలకు, ప్రతివాదినిభాద్యుని చేయవచ్చునా అను విషయంపై దీర్ఘాలోచన.

2. వివాదంలో ఉన్న ఈ సంస్థ ఒక త్రాగునీరు శుద్ధి చేయు కేంద్రము ,ఈ స్థలము మేడ్చల్ జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామము, సర్వే నెంబరు 283 నందు 1 ఎకరం 13 గుంటలుగా ఉన్నది. పైన చెప్పినట్లు , ఋణము చెల్లించుటలో విఫలమైన ందున, ఋణ–దాత సిండికేట్ బ్యాంకు ఈ ఆస్తిని వేలానికి తీసుకు వచ్చి , అందుకు గాను తేది.25-05-2017 నాటి ఈ – వేలం విజ్ఞప్తి ద్వారా అమ్మకం నోటీసు జారీ చేయుట , అందు ప్రతివాది వేలం – కొనుగోలు

దారుడుగావిజయం పొందినాడు. మా ముందున్న వివాదము యొక్క పూర్తి అవగాహన కొరకు , వేలము నోటీసులోని కొన్ని సంబంధిత నిబంధనలు, పేర్కొనుట ఒక అత్యవసరము:

"క్రింద వివరించిన బకాయిలు రాబట్టుట కొరకు ,సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ ఫోర్స్ మెంట్) రూలు నెం.8 మరియు 9కి (ఇక ముందు నిబంధ నలుగ చెప్పబడు) లోబడి **"ఎక్కడ ఎలా ఉన్నది అలాగున అక్కడ ఏమున్నది అది మరియు ఎటువంటి సహాయము లేని పద్ధతి"**పై ఈ క్రింద వర్ణించిన ఆస్తిని అమ్ముట జరిగినది :

........ ........ ........ ........ ........ ........

| | |
|---|---|
| 30-04-2017 తేదీ నాటికిమొత్తముబకాయిలుసొమ్ము | రూ. 13 ,97,26,258.77లు (పద మూడు కోట్ల తో ంభై ఏడు లక్షల, ఇరవై ఆరువేల , రెండు వందల యభై ఎనిమిది రూపాయల, డెభై ఏడు పైసలు) అక్కౌంటు నెం.లు 1)3730ఎస్.ఎల్.బి1409400022)30151010006439 పై చెల్లించు తేదీ వరకు భవిష్యత్తు వడ్డీ మరియు ఖర్చులు |
| బ్యాంకుకుతెలిసిన ఆస్తిపై ఋణ భారము వివరములు | **ఆస్థి నెం.01– లేవు**<br>**ఆస్థి నెం.02కొరకు: మా ఎం.ఓ .డికి,తదుపరి ఋణ భార పత్రములో ఈ క్రింది లావా దేవిలు కనుగొనబడినవి:**<br>1) తేది. 15-06-2016 నాటి పత్రము నెం. 2611/2016 ప్రకారం ,తాకట్టు ఋణగ్రస్తుడు , 540 చదరపు గజముల స్థలము ఒక ప్రైవేట్ వ్యక్తికి , రూ. 9 ,72,000/- విలువైన దానిని అమ్ముట జరిగినది.<br>2) తేది. 05/02/2015 నాటి పత్రము నెం.657/2015 ప్రకారముతాకట్టు ఋణగ్రస్తుడు రూ.12,42,000/- విలువైన 620.83 చదరపు గజముల స్థలమును రాంపల్లి పంచాయితీకి చెందిన ,ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు అమ్మినాడు.<br>3) తేది. 05-08-2014 నాటి పత్రము నెం. 2721/2014 ప్రకారం , గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు, రూ.2 ,4,8,000/-ల విలువకు 204.75 చదరపుగజముల ఆస్తిని విక్రయించినాడు. |

| | |
|---|---|
| స్థానికప్రభుత్వమునకు చెల్లించవలసిన,బకాయిలవివరములు(ఆస్తి పన్ను,నీటిమరియు మురుగు నీటి,విద్యుత్చకాయిలు మొదలగునవి) | రూపాయలు.83,17,152/-(ఎనభై మూడు లక్షల, పది హేడు వేల, నూట యాభై రెండు రూపాయలు మాత్రమే) |
| ఆస్తి యొక్క కనీసపు ధర | నెం. 01 ఆస్థి యొక్క రూ. 77,63,000/-<br>నెం.02 ఆస్థి యొక్క కనీస ధర రూ. 5 ,83,37,000/- (ఐదు కోట్ల ఎనభై మూడు లక్షల ,మూప్పై ఏడు వేల రూపాయలు మాత్రమే,మొత్తము 28 యంత్రముల కనీస ధర రూ.3,25,28,000/- (మూడు కోట్ల ,ఇరువై ఐదు లక్షల , ఇరువై ఎనిమిది వేల రూపాయలు ) |

........ ........ ........ ........ ........ ........

**<u>షరతులు మరియు నిబంధనలు:-</u>**

........ ........ ........ ........ ........ ........

21. గెలిచిన వేలం పాటదారుడు , స్టాంప్ రుసుములు , ఖర్చులతో కూడిన అమ్మకపు ధృవపత్రము,సహ రిజిస్ట్రేషను ఖర్చులు , కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వమునకు చెల్లించవలసిన చట్టపరమైన బకాయిలు , పన్నులు మరియు స్థానిక పన్నులు , మరియు ఆస్థికి సంబంధించు ప్రస్తుత మరియు భవిష్యత్తులోరాబోవువని.

........ ........ ........ ........ ........ ........

24. " ఇకపై ఉన్నది , ఉన్నదిమరియు ఎటువంటి సహాయము లేకుండా", అన్ని విధాలుగా, ఏమైనా చట్టపరమైన బకాయిలు చెల్లింపుకు లోబడి , ఆస్థి విక్రయించబడినది. నిర్దేశించిన వేలంపాట దారుడు ఆస్థి మీద ఎటువంటి అధికారిక, హక్కు ప్రతిపాదన, ఆరోపణలు/ఋణ భారములు, ఎటువంటి , బ్యాంకు యొక్క ఆధీనమునకు సంబంధించి విచక్షణతో కూడిన దర్యాప్తు, అన్ని విధములుగా చేసుకుని ఉండవలెను , మరియు ఆస్థి హక్కు మూలము , మరియు విస్తీర్ణము , దాని నాణ్యత , పరిమాణము , విషయంలో , బిడ్ దాఖలు చేయుటకు

ముందు, వారంతట వారు తృప్తి చెంది ఉండాలి. ఆస్థిలోని ఎటువంటి లోటుపాట్లు ఉన్న , పాల్గొనుచున్న వేలం పాటదారుడే , అన్ని రాబోవు పరిణామములకు , బిడ్ దరఖాస్తు తేది నుండి,పూర్తిగా తాను ఒక్కడేభాద్యుడు.

25. బిడ్ దాఖలు తరువాత/క్రయమాల నిర్ధారించిన తరువాత , విక్రయానికి పెట్టిన ఆస్థికి సంబంధించి దాని మీద ఛార్జీలు/ఋణ భారములు లేక ఎటువంటి ఇతర విషయములు మొదలగు ఏవిధమైన హక్కు కోరుట స్వీకరించబడవు.

26. క్రయము నందలి ఆస్థికి చెందిన ఏవిధమైన ఛార్జీలు , లీను హక్కు , ఋణ భారము , ఆస్థి పన్ను బకాయిలు , విద్యుత్ బిల్లు బకాయిలు మొదలగు లేక ,ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకు లేక ఎవరికైనా ఎటువంటి బకాయిలు మొదలగు వాటికి అధీకృత అధికారి ఏవిధముగ భాద్యులు కారు. "

3. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ ఫోర్స్ మెంటు) యాక్టు 2002కి లోబడి నిబంధనలు 8మరియు9 (ఇక ముందు నిబంధనలుగా చెప్పబడు) ప్రకారముగా ,ఇకపై ఉన్నది ,ఉన్నది మరియు ఎటువంటి సహాయము లేకుండా" అట్టి సంస్థకు విక్రయించినట్లు , పైన చెప్పిన వేలము నోటీసు తెలియచేయుచున్నది. పైన చెప్పిన ఇ–వేలం క్రయ నోటీసు తెల్పునది ఏమనగా , మొత్తము చెల్లించవలసిన బకాయిలు చాలా ఎక్కువ , వేలం కనీస ధర నిర్ణయించినది చాలా తక్కువ దక్కించు కున్న వేలం పాట దారుని క్రయ ప్రతిఫలము రూ. 9 ,18,65,000/– అది సుమారుగా కనీస వేలం ధర కన్నా , పదిలక్షలు రూపాయలు అధికముపైనిబంధన 24 పునరుత్పత్తి ప్రకారము పునరుట ంకిచిన విశదీకరించునది ఏమనగా క్రయము "ఎక్కడ ఉంది , ఏది ఉంది మరియు ఏవిధమైన సహాయము లేకుండా ఉండగా , "అన్ని విషయములు మరియు చట్టపరమైన బకాయిలు " కూడా అటువంటిదే అదనముగా ఈ నిబంధన , వేరొక నిబంధన 26కు లోబడి, అనగా వేలం పాట నిర్వహించుచున్నఅధీకృత అధికారి, ఎటువంటి సుంకములు, లీను ఋణ భారము , ఆస్థి పన్ను బకాయిలు , విద్యుత్ బకాయిలు మొదలు వాటి బాధ్యత నుండి తనను తాను విముక్తుడుగా చేసుకొనినాడు. వేలం పాట నోటీసు వేలం కనీస ధర నిర్ణయించబడినదను విషయంలో దానికి మించి సుమారు పది లక్షలు రూపాయలకు బిడ్ దాఖలులో ఎటువంటి సందేహము లేకుండా ఈ అన్ని నిబంధనల సమగ్రముగా చదువుట

యొక్క ఉద్దేశ్యము ,మరియు కొన్ని విధముల రుసుములు , లీను , రుణభారము , విద్యుత్ బకాయిలుతో కలిపి కూడా చెల్లించబడిన క్రయ ఒప్పుదల పరిధికి స్పష్టముగా మించి ఉన్నవి.

4. తదుపరి మనము, వేలం పాటు దరిమిలా అమలు పర్చిన , తేది. 29-09-2017 నాటి క్రయ పత్రము పరిశీలించెదము , అది " హామీ పొందిన ఋణ దాతకు తెలిసిన అన్ని ఋణ భారముల నుండి విముక్తి పొందినది" అను ఏర్పాటు క్రయము కొరకు నిబంధన చేయబడినది. " హక్కు మూలములో ఎటువంటి లోపముల వలన వచ్చు ఎట్టి నష్టము , అటువంటి హక్కు మూలములోని లోపముల వలన వచ్చునట్టి వ్యాజ్యమునకు వచ్చు వ్యయములతో పాటు , శాసనపరమైన బాధ్యతలు పన్నులు తిరిగి వసూలుతో కలసి వాటి మీద ప్రతివాదికి , విక్రయదారుడు నష్టపరిహార నిబంధన ఏర్పాటు చేసినాడు"ఈ నిబంధనలో తెలియపర్చిన అంశములను ఇట్లు నష్ట పరిహారము పరిమితము చేయబడినది , హక్కు మూలములోని లోపములను వర్తించును, విద్యుత్ బకాయిలు వంటి ఇతర బాధ్యతలకు కాదు.

5. నీటి శుద్ధి కేంద్రము నిర్వహించుట కొరకు 500 కె.వి.ఎ. విద్యుత్ సరఫరా అనుమతి గుర్తించి,మొదటి అప్పీలుదారునికి దరఖాస్తు చేసినప్పుడు ,ప్రతివాదికి సమస్య తలెత్తినది ఆయన అభర్ధన, 26-10-2017 తేది నాటికి గతానికి చెందిన రూ.50 ,47,715/-ల విద్యుత్ బకాయిలు ఉన్నవను కారణము మీద తిరస్కరించబడినది జనరల్ టెర్మ్స్ అండ్ కండిషన్స్ ఆఫ్ సప్లయ్ ఆఫ్ డిస్ట్రిబ్యూషన్ అండ్ రిటైల్ సప్లయ్ లైసెన్స్ ఇన్ ఎపి (క్లుప్తంగా జనరల్ కండిషన్ అండ్సాధారణ షరతులు లోని) క్లాజులు 5 ,9,6 మరియు 8 ,4 లను చదివిన దాని ఆధారముగా ఈ బకాయిని క్రొత్త క్రయదారుని ( అనగా ప్రతివాది) నుండి రాబట్టుకొను హక్కును అప్పీలుదారు నెం.1 దృఢంగా కోరుచున్నారు , ఈ క్లాజులు క్రింది విధంగా తిరిగి ఊటకించుట జరిగినది:

" **5,9,6, ఒప్పందము రద్దు చేసిన పిదప సర్వీసు లైను నేల మట్టము చేయబడుట :**

ఎల్.టి లేక హెచ్.టి ఒప్పందము రద్దు చేయబడిన మీదట , సంస్థ సర్వీసులైనునేలమట్టముచేయుట,మీటరు,కటౌట్వంటి, వస్తువులను తొలగించుటకు అధీకృతులై ఉన్నారు. ఒప్పందము రద్దైన తరువాత, అదే ఆవరణ కొరకు, సరఫరా నిమిత్తము, ఆయనచే దరఖాస్తు చేయబడినప్పుడు, దాని కొరకు గత కాలపు సర్వీసుకు సంబంధించి

బకాయిలు లేని పక్షములో మాత్రము, వినియోగదారుడు క్రొత్త దరఖాస్తు దారునిగా వ్యవహరించబడును ”

........ ........ ........ ........ ........ ........

**“8.4 సర్వీసు కనెక్షన్ బదలాయిపు**

అటువంటి ఆస్థి అమ్మటకు ముందుగా విక్రయ దారుడు కంపెనీకి ఇవ్వవలసిన అన్ని బకాయిలు చెల్లించవలెను. పైన చెప్పిన బకాయిలు విక్రయదారుడు చెల్లించని యెడల, అట్టి ఆవరణకు ముందుగా ఉన్నట్టి కనెక్షన్ ద్వారా, విద్యుత్ సరఫరాను తిరస్కరించ వచ్చును, లేక కంపెనీకి చెల్లించవలసిన అన్ని బకాయిలు చెల్లించు వరకు క్రొత్త కనెక్షన్‌తిరస్కరించబడును.”

6. జనరల్ టర్మ్స్ మరియు కండిషన్స్ ఆఫ్ సప్లయ్ తో కలసి చదువబడు ,ఎలక్ట్రిసిటీ యాక్టు, 2003కి లోబడి చట్ట బద్ధమైన బకాయిలు పైన పేర్కొన్న బకాయిలు భాగమేనని మనము గుర్తించవలసి ఉన్నది.

7. ముందుగానే చెప్పి ఉల్లేఖించబడిన ఈ డిమాండ్లను, తదుపరి క్రయదారుడిగా, ప్రతివాది, గత యజమాని బకాయిలకు తాను బాధ్యుడిని కాదను వాదన మీద , ప్రతివాది వాటిని రద్దు చేయుట కోరుతూ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ హైకోరు ముందు రిట్ పిటిషను దాఖలు పర్చినాడు, ఆ పక్షమున, ఈ కోర్టు యొక్క **ఇషా మార్బుల్స్ మరియు బిహార్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు మరియు ఇతరుడు** (1995) 2 ఎస్.సి.సి.648 **మరియు సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్(సి.ఎం.డి ద్వారా) మరియు ఇతరులు గోపాల్ అగర్వాల్ మరియు ఇతరులు** (2018) 12 ఎస్.సి.సి.644తీర్పులపై ఆధారపడినారు ఈ తీర్పుల పైన నమ్మకము మీదట,విజ్ఞులు ఏక సభ్య న్యాయమూర్తి , అప్పీలుదారు నెం.1యొక్క డిమాండు రద్దు పరుస్తూ నిర్ధేశములు జారీ చేయుటకు ప్రోద్బలమైనది ఈ ఉత్తర్వుల మీద ద్విసభ్య ధర్మశనము ముందు వచ్చిన అప్పీలు కూడా తేది. 30-04-2018 నాడు కొట్టి వేయబడినది.

8. పైన చెప్పిన వివాదములోని ఆకృతుల విన్నపములను మేము పరిశీలించినాము , మరియు ఇషా మార్బుల్స్ , ( పైన చెప్పినట్లుగా) కేసులోని వాస్తవమును గుర్తించినాము , అందులో, స్టేట్ ఫైనాన్షియల్ ఏక్టు , 1951లోని సెక్షన్ 29(1)ను అనుసరించి విక్రయము జరిగినది, కానీ ముఖ్యమైన అంశము ఏమైఉన్నదంటే , ప్రస్తుత వేలం నోటీసులో ఉన్నట్లుగా విద్యుత్ బకాయిలు తదితర బకాయిలు గుర్తించి నిశ్చితముగా వ్యవహరించు వాదాంశము లేనేలేదు. ఎలక్ట్రిసిటీ యాక్టు , 1910లోని సెక్షన్-2 (సి)కిలోబడి , వినియోగదారుడు అనగా విద్యుత్ శక్తి సరఫరాను పొందిన వ్యక్తి అను విషయం నొక్కి చెప్పుటకు, ఎలక్ట్రిసిటీ యాక్టు, 1910

నందలి సెక్షన్ 24 సందర్భంలో ఈ కోర్టు తను తీసుకున్న స్థానము స్పష్ట పర్చినది మరియు విద్యుత్ బకాయిలు చెల్లించు బాధ్యతను వినియోగదారుని మీద మాత్రమే మోపబడినది , సంగతమైన కాలంలో కొనుగోలుదారుడు వినియోగదారుడు కాదు. విద్యుత్ శక్తి వినియోగము జరుగకుండానే, ఇది కూడా ఏమని చెప్పబడినదంటే వినియోగ ఖర్చులు కొరకు న్యాయపరమైన ఎటువంటి వినియోగ రుసుములు, లేకున్న సందర్భంలో, తదుపరి క్రయదారుడు కేవలం విద్యుత్ పునరుద్ధరణ కోరుకొనుచున్నాడు మేము ప్రత్యేకించి తేది.15-11-2019 ఉత్తర్వులులోని ప్రతివాది వకీలుకుప్రశ్నను సంధించాము , ఏమనగా ,"విద్యుత్ బకాయిలుఅనేక బకాయిలుతో సహా అధీకృత అధికారిని దోష విముక్తిణి చేసిన , ఆధారపడుటకు కోరిన న్యాయ తీర్పుల సందర్భంలో,ప్రస్తుత ఇ- వేలం నోటీసులో ఉన్న ప్రత్యేకమైన క్లాజు 26 కలిగి ఉన్నదా లేదా ప్రతివాది సూచించినలోని తీర్పులలోని విషయంపై దృష్టి సారించిన పిదవ ప్రశ్నించబడిన ఈ కేసులలో అటువంటి క్లాజులు ఏమి లేనే లేవు.

9. మేము కూడా గమనించవలసి ఉన్నది ఏమనగా విద్యుత్ బకాయిలు విషయమును వ్యవహరిస్తూ తదుపరి కాలంలో న్యాయపరమైన తీర్పులు ఉన్నవి. సరఫరా షరతులు నిబంధనలు క్రిందికి వచ్చు బకాయిలు, చట్టపరమైన బకాయిల గుణానికి భాగమై వుండును అను విషయం,త్రిసభ్య ధర్మాసనం తీర్మానించుట జరిగినది ( **హైదరబాద్ వనస్పతి లిమిటెడ్ మరియు స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు మరియు ఇతరులు**(1998) 4 ఎస్.సి.సి 470 ) ప్రతి వినియోగదారునితో ఒప్పందములు ఏర్పరచుకొనును అను వాస్తవము విద్యుత్ సరఫరాకు చెందిన షరతులు మరియు నిబంధనలు వినియోగదారుని దృష్టికి తీసుకొనివచ్చుటే దాని ప్రయోజనము , కానీ బకాయిలను ఒప్పంద బద్ధమైనదిగా చేయదు.

10. ఈ న్యాయస్థానము యొక్క ,**దక్షిణ్ హర్యానా బిజ్లీ వితరన్ నిగమ్ లిమిటెడ్ మరియు పారామౌంట్ పాలిమర్స్ (ప్రై) లిమిటెడ్** (2006) 13 ఎస్.సి.సి 101 (2) న్యాయమూర్తుల బెంచ్ తీర్పులోని పరిశీలన నుండి మనము బలిమిని తీసుకొనవచ్చును , వాటిలో ప్రస్తుత కేసులో ఉన్నట్లుగా కొన్ని పోలికలు ఉన్నవి , అది విద్యుత్ బకాయిలతో వ్యవహరించు విషయమైనది. గ్రహించినది ఏమనగా ఇటువంటి సంఘటన క్రమములో బదిలీని పొందిన వ్యక్తి సర్వీసు కనెక్షన్ అనుభవించాలని కోరుకున్నట్లయితే విద్యుత్ సరఫరా దారునకు అతను చెల్లించవలసిన బకాయిలు ఏమైనా ఉన్నట్లైతే చెల్లించవలసి ఉండును ఆవిధంగా , ముందుగా ప్రకటిస్తే తప్ప , కనెక్షన్ పునరుద్ధరణ గాని లేక నూతన కనెక్షన్ గాని ఇవ్వబడవు.

11. మనము ఇది కూడా గమనించాల్సి ఉంటుంది అది ఏమనగా ,ఇకపై ఉన్నది , ఉన్నదిమరియు ఎట్టి సహాయము లేకుండా, ఒక వేలం పాటదారుడుగా ప్రతివాది ప్రాంగణమును తనిఖీలో చేసి ఉండవలసినది మరియు అన్ని రకముల బకాయిలు గురించి సోధన చేసి ఉండవలసి ఉన్నది. పైన పేర్కొన్న తీర్పులో వలెనే ప్రస్తుత కేసులోని వాస్తవములు , గుణములో చాలా స్పష్టముగా ఉన్నాయి ,ఎందుకంటే విద్యుత్ బిల్లులతో కలసి ఇతర అనేక ఖాతాలలోని బకాయిలు పరిమాణము యొక్క ఖచ్చితమైన ఉదహరించుట జరిగినట్లు ఉన్నది. ఈవిధంగా ప్రతివాదిని స్పష్టమైన నోటీసులో ఉంచుట జరిగినది.

12. ఇటువంటిదే క్లాజు కలిగి ఉన్న కేసులో ఇదే దృష్టి కోణము వ్యక్త పర్చబడినది,**పశ్చిమాంచల్ విద్యుత్ వితరన్ నిగమ్ లిమిటెడ్ మరియు ఇతరులు మరియు డివిఎస్ స్టీల్స్ మరియు ఎల్లోయ్స్ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు** (2009) 1 ఎస్.సి.సి 210 ( 2 జడ్జి బెంచీ )ఇంకనూ ఏమి గమనించబడినదంటే , విద్యుత్ సరఫరా లేక కనెక్షన్ అనుమతికి సంబంధించిననిబంధనలను ఏదేని శాసన బద్ధ నియమములతో పరిపాలితములైనను , అటువంటి నియమములు మరియు నిబంధనలు లేక షరతులు మరియు నిబంధనలు నిరంకుశమైనవి, అసముచితమైనవి కానంత వరకు , అటువంటి నియమములు కొరినంత మేరకు సంతృప్తి పరచుటకు సరఫరా దారుడు పట్టు పట్టవచ్చును బకాయిల చెల్లించుటకున్న షరతులనే అసముచితమైనవని నిరంకుశమైనవని పేర్కొన రాదు.

13. మనము స్పల్ప వైరుధ్యమైన ధృక్కోణము **హర్యానా స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు మరియు హనుమాన్ రైస్ మిల్స్ ,ధనౌరీ మరియు ఇతరులు** (2010) 9 ఎస్.సి.సి 145 ( 2 జడ్జి బెంచీ )తీర్పులో గమనించగలము విక్రయములోని షరతులు మరియు నిబంధనలలో , ఇవ్వబడిన పరిస్థితుల క్రయములో , అక్కడ విద్యుత్ బకాయిలు తెలియ చెప్పబడనప్పుడు , ఆ వాస్తవములలో, తదుపరి బదలీ పొందిన వ్యక్తి మీద బకాయిలు ప్రతిపాదించరాదు అని తీర్మానించబడినది.

**14. స్పెషల్ ఆఫీసరు, కామర్స్, నార్త్ ఈస్ట్రన్ ఎలక్ట్రిసిటీ సప్లయ్ కంపెనీ ఆఫ్ ఒరిస్సా మరియు (ఎన్.ఇ.ఎస్.సి.ఓ) వి. రఘునాథ్ పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇంకొకరు** (2012) 13 ఎస్.సి.సి. 479 (2 జడ్జి బెంచ్ )తీర్పులో, మొదటి సారి కనెక్షన్ పొందుటను కోరుట మరియు తిరిగి కనెక్షన్ పొందుటకు మధ్య వైరుధ్య సూచన చేయబడినది ఆ కేసులో గత యజమాని నుండి వేలం కొనుగోలు దారుకు సర్వీసు బదిలీ కొరకు దరఖాస్తు చేయబడలేదు , కానీ వాస్తవముగా ఒక క్రొత్త కనెక్షన్ మాత్రమే కోరబడినది అక్కడి నిబంధనలు దృష్ట్యా కనెక్షన్ పునరుద్ధరించు

సందర్భంలోనే గత బకాయిలు చెల్లించవలసి ఉండును. అందుచేత ప్రతివాదులు, విద్యుత్ ఋణ బాధ్యత నుండి విముక్తులని చెప్పబడినది ఈ కోర్టు ,**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (వారి సిఎండిద్వారా) మరియు ఇతరులు** ( పైన పేర్కొన్న) కేసులోని వాస్తవములు **నెస్కో** (పైన చెప్పిన )కేసులోనివి ఒకటే అని చెప్పి అదే మార్గమును అనుసరించబడినది. గత యజమానులు, ఎవరైతే కనెక్షన్ పొందినారో, వారి బకాయిల చెల్లించు బాధ్యత అంశములో కొంత అ స్పష్టత ఉన్నదని , మా ముందు వాదించినట్లుగా మేము పైన చెప్పిన తీర్పును ఆకళింపు చేసుకున్నాము వాస్తవములలో కొన్ని వైరుధ్యములున్నవి , కానీ మా దృష్టి కోణములో ఇక్కడ ఒక సుస్పష్టమైన న్యాయపరమైన ఆలోచన వెలువడుట జరిగినది , దానిని నొక్కి చెప్పవలసినఅగత్యమున్నది:

ఎ) విద్యుత్ శక్తి చట్టము మరియు షరతులు మరియు నిబంధనల ప్రకారము సరఫరాలో ఎక్కడైతే విద్యుత్ బకాయిలు చట్టపరమైన స్వభావము కలిగి ఉన్నవో, చట్టములోని నిబంధనల దృష్ట్యా రద్దు చేయ జాలరు , ప్రత్యేకించి ఎలక్ట్రిసిటీ యాక్టు, 2003లోని సెక్షన్ 56 వలన ఎలక్ట్రిసిటీ యాక్టు 1910 , నందలి సెక్షన్ 24తో రెండు ఒకే విషయమునకు చెందిన సూత్రములులో పూర్తిగా ఒప్పంద స్వభావము కల బకాయిల గుణములో పాల్గొనలేదు.

బి) ప్రశ్నించబడుతున్న ఇ–వేలంపాట నోటీసు కేసులలో , విద్యుత్ బకాయిలు ఉండగా, ప్రమాణ నిర్ణయము ఉన్న లేకున్నా , అవి నిశ్చితముగా కొనుగోలు దారుని చెల్లించ వలసిన బాధ్యతగా తెలియచేయబడినది మరియు ఎక్కడ ఇకపై ఉన్నది, ఉన్నది మరియు ఎట్టి సహాయము లేకుండా "క్రయము జరిగినది , విద్యుత్ బకాయిలు చెల్లించవలసిన బాధ్యత ప్రతివాది మీదనే ఉండును (కొనుగోలు దారుడు)

సి. జనరల్ టెర్మ్స్ మరియు కండిషన్స్ ప్రకారము కనెక్షన్ లేక రికనెక్షన్ అనబడు రెండు అంశములు అంతర్లీన మైనందున వాటి మీద చర్చ ప్రస్తుత కేసు వంటి కేసులలో
ఉండబోదు.

15. వెలువడిన న్యాయపరమైన పరిస్థితి దృష్ట్యా ప్రశ్నించబడిన ఉత్తర్వులు నిలువ జాలవు , మరియు ఆ ప్రకారముగా తొలగించబడినవి అప్పీలు దారుడు నెం.1 ప్రతివాది – కొనుగోలుదారుని నుండి, గత యజమాని చెల్లించవలసిన బకాయిలను కోరుటకు తన పరిధిలో సరిగానే ఉన్నాడు, అని మా యొక్క అభిప్రాయము

16. ఆ ప్రకారంగా అప్పీలు అనుకూలంగా తీర్మానించబడుతూ కక్షిదారులు ఎవరి ఖర్చులు వారే భరించవలెను అని నిర్ణయించబడినది.

........ (న్యాయమూర్తి)
[సంజయ్ కిషన్ కౌల్ ]

........ (న్యాయమూర్తి)
[కె.ఎం. జోసెఫ్ ]

న్యూఢిల్లీ
జూన్ 01, 2020.

**గమనిక :–** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది.